రామప్రసాద్ బిస్మిల్

రచన:

యన్.పి. శంకర నారాయణరావు

తెలుగు అనువాదం:

హనుమత్ప్రసాద్

ప్రధాన సంపాదకులు

(మూలరచన)

ఎల్.ఎస్. శేషగిరిరావు

భారత భారతి పుస్తక మాల

(తెలుగు సంస్కరణ)

3-4-852, బర్కత్‌పురా, హైదరాబాద్ - 27.

ప్రచురణ కర్తలు:
నవభారతి ప్రచురణలు
పోస్ట్ బాక్స్ నెం. 1041
నారాయణగూడా, హైదరాబాద్ - 29.

తెలుగు సంస్కరణ సంపాదకులు:
టి. హరిహరశర్మ

ప్రథమ ముద్రణ: జనవరి 1994

వెల: రూ. 5.00

ప్రతులకు:
సాహిత్య నికేతన్
3-4-852, బర్కత్‌పురా,
హైదరాబాద్ - 27.

ఇది మా మాట

కేవలం భారతదేశంలోనే కాక, మొత్తం ప్రపంచంలోనే ప్రఖ్యాతులైన మన పూర్వీకులను స్మరించడం, వారి జీవితాలను అధ్యయనం చేయడం ఎల్లప్పుడూ ప్రేరణదాయకంగాను, మార్గదర్శకంగాను ఉండగలదనడంలో సందేహం లేదు.

మన చరిత్రకే వన్నెతెచ్చిన ఆ మహనీయుల జీవితాలను సరళమైన, ఉత్తేజకరమైన భాషలో ప్రజలకందించే చక్కని ప్రయత్నాన్ని రాష్ట్రోత్థాన పరిషత్, బెంగుళూరు వారు ప్రారంభించారు.

"నవభారతి" ఆ పుస్తకాలను తెలుగులోకి అనువదించే బృహత్కార్యాన్ని చేపట్టింది. భారత భారతి పుస్తకమాల రూపంలో మీ చేతుల్లో ఉన్న పుస్తకాలు ఆ ప్రయత్న ఫలితమే. మన చరిత్రలోని మహాపురుషుల జీవితాలు ఈ పుస్తకమాల ద్వారా మీకందించబడతాయి.

అమరమైన, అనంతమైన మన గత చరిత్ర అనే అమృత స్రోతస్సును తరువాతి తరానికి అందించగలుగుతున్నామనే సంతృప్తితో ఈ పుస్తకాలను మీ ముందు పెడుతున్నాం. మీరు కూడా ఈ కృషిని ప్రశంసించగలరని, ప్రోత్సహించగలరని ఆశిస్తాను.

మూల రచనను సరళమైన, ఆహ్లాదకరమైన రీతిలో తెలుగులోకి అనువదించిన అనువాదకులకు ధన్యవాదాలు.

హరిహరశర్మ

సంపాదకులు.

రామప్రసాద్ బిస్మిల్

మాతృభూమి కోసం తన ప్రాణాలను నవ్వుతూ త్యాగం చేసిన విప్లవ వీరుడు. పిచ్చెక్కిన విదేశీ ప్రభుత్వ బాధలకు గురై, పోలీసులచే వేటాడబడి తోటివారిచే మోస గించబడిన వ్యక్తి. అయినా బానిసత్వాన్ని దగ్ధం చేయగల విప్లవ జ్యోతిని వెలిగించాడు. కాకోరి రైలు దోపిడిలో నాయకుడు. ఆయన కవిత భారతమాత చరణారవిందాల కర్పించిన పుష్పాంజలి.

రామ్ప్రసాద్ బిస్మిల్

అది 1927 వ సంవత్సరం డిసెంబర్ 18వ తేదీ.

ఓ మధ్య వయస్కురాలైన మహిళ గోరఖ్‌పూర్ సెంట్రల్ జైలు ప్రధాన ద్వారం వద్ద ఎవరికోసమో నిరీక్షిస్తోంది. ఆమె ముఖంలో గాంభీర్యంతో బాటు ఆదుర్దాకూడా ఉంది. జైలు అధికారులనుంచి వచ్చే పిలుపుకోసం ఆమె వేచి ఉంది. ఇంతలో ఆమె భర్త కూడా అక్కడికి వచ్చాడు. తనకంటే ముందుగా వచ్చిన భార్యను చూసి ఆశ్చర్యపడ్డాడు. ఆమె ప్రక్కనే కూర్చున్నాడు. మరో యువకుడు అక్కడికి వచ్చాడు. అతను వాళ్ళకి బంధువేంకాదు.

ఇంతలో జైలు అధికారులనుండి పిలుపు వచ్చింది. భార్యాభర్తలిద్దరూ నడిచారు. యువకుడు వాళ్ళని అను సరించాడు. 'ఎవరునువ్వు' రక్షకభటుడు గద్దించాడు. 'అతన్నికూడ పంపుబాబూ, మా చెల్లెలుకొడుకే,' అంది మహిళ, ముగ్గురూ, మరునాడు మృత్యువును కౌగ లించుకోనున్న సమరయోధుణ్ణి కలిసేందుకు జైలులో ప్రవేశించారు.

ధైర్యశాలి: సంకెళ్ళతో బంధింపబడిన ఆ స్వాతంత్ర్య యోధుణ్ణి అక్కడకు తీసుకు వచ్చారు. సంకెళ్ళు అతని శరీరానికి ఆభరణాల్లా వున్నాయి. చివరిసారిగా చూడగలిగిన, 'అమ్మా' అని పిలవగలిగిన సమయమిది. ఆ ఆలోచన మనసులో నిండగానే అతడు మాట్లాడకుండా నిలబడిపోయాడు. కళ్ళ నుండి అశ్రుధారలు ప్రవహించాయి. " ఇవేమిటి నాయనా?" నాకొడుకును గురించి నేను గొప్పవీరుడిగా ఊహించుకున్నాను. నాకొడుకు చావుకు భయపడుతాడని నేనెప్పుడూ ఊహించలేదు. ఇలా రోదిస్తూ మృత్యు వాతపడాలను కున్నప్పుడు అటువంటి ఉద్యమాల్లో ఎందుకు పాల్గొన్నావు?" అని తల్లి కొడుకుని నిష్ఠూరమాడింది. ఆమె దృఢచిత్తానికి జైలు అధికారులు నిశ్చేష్టులయ్యారు.

"అమ్మా! ఇవి భయంకొద్దీ వస్తున్న కన్నీళ్ళు కాదు. ఆనందబాష్పాలు. నీలాంటి తల్లికి పుత్రుడనైనందుకు కలుగుతున్న ఆనందమిది" అన్నాడు ఆయోధుడు. అతడే రామ్‌ప్రసాద్‌బిస్మిల్. 'కాకోరీ దోపిడీ' సంఘటనలో ప్రధాన నాయకుడు.

వారి చివరి కలయిక ముగిసింది.

మరునాడు రామ్‌ప్రసాద్ మామూలుకంటే త్వరగా లేచాడు. స్నానం చేసి ప్రార్థన చేసుకున్నాడు. అమ్మకు చివరి ఉత్తరం వ్రాశాడు. ప్రశాంత చిత్తంతో చావును నిరీక్షిస్తూ కూర్చున్నాడు.

అధికారులు వచ్చారు. సంకెళ్ళను తొలగించారు. అతన్ని తీసుకు వెళ్ళారు. యోధుడిగా అడుగులు వేశాడు రాంప్రసాద్, అధికారులు ఆశ్చర్యపడ్డారు. ఉరి కంబం చేరగానే, 'వందేమాతరం, భారత్ మాతాకీ జయ్, బ్రిటీష్ ప్రభుత్వం నశించాలి' అని నినదించాడు రాంప్రసాద్. మృత్యువును కౌగిలించుకున్నాడు. జైలు బైట అతని తల్లి తండ్రులేకాక వందలాదిమంది సజల నయనాలతో ఆతని శవం కోసం నిరీక్షిస్తున్నారు. అతని పార్థివ శరీరాన్ని పుష్పమాలలతో అలంకరించి ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. అంత్యక్రియలు జరిగాయి. స్వతంత్రభారతం కోసం కలలుగని సర్వం త్యాగం చేసిన అమరవీరుల వరుసలో రామ్‌ప్రసాద్ చేరిపోయాడు.

బాల్యం:

ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ అతని జన్మ

స్థానం. 1897వ సంవత్సరంలో అతడు జన్మించాడు. ఆతని పూర్వీకులు గ్వాలియర్ సంస్థానంలోని ధోమ ర్‌గడ్ కు చెందినవారు. చంబల్‌నది తీరంలో ఉన్న గ్రామాల్లో బ్రిటీష్ ప్రభువులు తమ రాజ్యాధికారాన్ని స్థాపించుకోలేకపోయారు. రామ్‌ప్రసాద్ జన్మించినది అటువంటి గ్రామమే. ఆతని తండ్రి మురళీధర్ కు కొద్దిపాటి విద్యవుంది. షాజహాన్‌పూర్ పురపాలక సంఘంలో ఆయనకు ఉద్యోగం, ఉద్యోగంతో అలసిపోయి ఆయన బళ్లను అద్దెకిచ్చే వ్యాపారం పెట్టుకున్నాడు. ఆయన పెద్దకొడుకు ఎక్కువకాలం బతకలేదు. రెండవవాడు రాంప్రసాద్. రామ్‌ప్రసాద్‌కు కూడా రోగలక్షణాలు మొదలయినాయి. చివరికి ఎలాగోలా గండం గట్టెక్కి ఆకుటుంబపు వెలుగై నిలిచాడు.

ఆతని ఏడవఏట తండ్రి హిందీ నేర్పాడు. ఉర్దూ నేర్చుకునేందుకు మౌల్వీ వద్దకు కూడా పంపారు. తదుపరి పాఠశాలలో చేర్చారు. ఉర్దూలో నాల్గవతరగతి ముగిసేటప్పటికి ఆతని వయస్సు 14 సంవత్సరాలు. ఊర్దూనవలలు చదివేవాడు. నవలలుకొనేందుకు

తండ్రి జేబులోనుంచి డబ్బు దొంగిలించేవాడు. అప్పు డప్పుడూ పొగతాగేవాడు. భంగు కూడా ఎప్పుడన్నా పుచ్చుకునేవాడు. ఐదవతరగతిలో తప్పికూర్చున్నాడు. ఆతని 'దొంగతనం' అలవాటు గురించి తెలుసుకున్న తండ్రి తన అల్మారా తాళం మార్చాడు. ఆంగ్లపా ఠశాలలో చేరేందుకు రామ్‌ప్రసాద్ ఉబలాటపడ్డాడు. తండ్రికిష్టంలేకపోయినా తల్లిప్రోద్బలంతో ఆంగ్లపాఠశా లలో చేరాడు.

కొత్తదారి:

తన యింటికి సమీపంలో ఉన్న దేవాలయానికి ఒక కొత్త పూజారి వచ్చాడు. బాలుడైనా రామ్‌ప్ర సాద్ అంటే అతనిష్టపడ్డాడు. ఆ పూజారి సాంగ త్యంలో క్రమంగా రామ్‌ప్రసాద్ చెడు అలవాట్లకు స్వస్తి చెప్పాడు. కొన్ని దైవప్రార్థనలు నేర్చుకున్నాడు. పాఠ శాలలో కూడా మంచి స్నేహితుడు సుశీలచంద్ర సేన్ దొరికాడు. పొగత్రాగడం కూడా మానేశాడు.

మున్షీ ఇంద్రజిత్ అనే ఓ పెద్దమనిషి రామ్‌ప్ర సాద్ ప్రార్థనలు జరపడం చూశాడు. సంతోషపడ్డాడు. ఆతనికి సంధ్యావందనం నేర్పాడు. ఆర్యసమాజ్

గురించి చెప్పాడు. స్వామి దయానంద సరస్వతి వ్రాసిన 'సత్యార్థప్రకాశము'ను రామ్‌ప్రసాద్ చదివాడు. అది అతన్నెంతగానో ప్రభావితం చేసింది. ధైర్యంగా బతికేందుకు దారి తెలిపింది. బ్రహ్మచర్యవ్రత దీక్ష ప్రాముఖ్యాన్ని గ్రహించిన రామ్‌ప్రసాద్ మనసా, వాచా, కర్మణా, ఆ వ్రతాన్ని ఆచరించాడు. సాయంత్రంపూట భోజనం మానివేశాడు. ఉప్పు,పులుపు పదార్థాలను వదిలిపెట్టాడు. ఈ వ్రతం ఆచరించడం వల్ల అతని ముఖంలో చక్కటి వర్చస్సు వచ్చింది. దేహం ఉక్కులా సుధృడం అయింది.

సోమదేవస్వామి:

ఆర్యసమాజ్ నియమ నిబంధనావళితో రామ్‌ప్రసాద్ బాగా ప్రభావితమయ్యాడు. తండ్రికి, ఆతనికి మధ్య వేడివేడి చర్చలు అపుడపుడూ జరుగుతుండేవి. కోపించిన తండ్రి ఓసారి రామ్‌ప్రసాద్‌ను యింటినుంచి వెళ్ళగొట్టాడు. దగ్గరలో ఉన్న అడవుల్లో 1,2 రోజులు తిరిగి రాంప్రసాద్ మళ్ళీ షాజహాన్‌పూర్ చేరాడు. ఆర్యసమాజ్ నిర్వహిస్తున్న సభలో ఉపన్యాసం వింటున్న రాంప్రసాద్‌ను తండ్రి పంపిన

మనుషులు లాక్కెళ్ళారు. అతను చదువుకున్న క్రైస్తవమిషనరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ముందు నిలబెట్టారు. ఆ క్రైస్తవఫాదరీ తండ్రీకొడుకుల్ని హెచ్చరించి పంపాడు. తనకొడుకుని దెబ్బలతో మార్చలేమని మురళీధర్ గ్రహించాడు. ఆర్యసమాజ్‌లోని యువకులంతా కలసి 'ఆర్యకుమార సభ'ను ప్రారంభించారు. సభలు ఊరేగింపులు జరుగుతున్నాయి. ఇవి హిందూ, ముస్లిం తగాదాలకు దారితీస్తాయని పోలీసులు భయపడ్డారు. వీటిపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఆర్యసమాజ్‌లోని పెద్దలక్కూడా పిల్లల ప్రవర్తన నచ్చలేదు. క్రమంగా ఆర్యకుమారసభ కనుమరుగైంది. ఆర్యసమాజ నాయకులు స్వామి సోమదేవజీ ఆసమయంలో ఆరోగ్యం నిమిత్తం అక్కడకు వచ్చారు. శరీరంలో రక్తంతగ్గి ఆయన బలహీనంగా ఉన్నారు. యువకుడైన రాంప్రసాద్ స్వామి సేవకై తన్నుతాను సమర్పించుకున్నాడు.

సోమదేవస్వామి గొప్పమేధావి. దేశభక్తుడు. "యోగ"లో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉంది. మతం, రాజకీయాలు ఇత్యాది విషయాలపై ఆయన రాంప్ర

5-00
Acc No 27784
923.254
SAN

పాద్‌ను సలహా యిచ్చారు. కొన్ని మంచి పుస్తకాల పేర్లు చెప్పి ఆయన రాంప్రసాద్‌కు చదవమన్నారు. రాంప్రసాద్‌లో ఆలోచనలు వికసించాయి. 1916వ సంవత్సరంలో లాహోర్ కుట్రకేసులో భాయి పరమానందజీకి ఉరిశిక్ష విధించారు. 'జనవా సిక్ హింద్' అన్న పేరుతో ఆయన ఓ గ్రంధం వ్రాశారు. రాంప్రసాద్ ఆపుస్తకం చదివాడు. పరమానందజీ యెడ అతనికి భక్తి కుదిరింది. పరమానందజీకి ఉరిశిక్షపడిందని తెలియగానే అతని రక్తం వేడెక్కింది. జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకునేందుకు నిశ్చయించాడు. తన నిశ్చయాన్ని సోమదేవ స్వామికి చెప్పాడు. 'ప్రతిజ్ఞ చేయటం తేలికే, ఆచరించటమే కష్టం' అన్నారాయన. అపుడు రామ్‌ప్రసాద్ సోమదేవస్వామి పాదాలు తాకి 'ఈ పవిత్రపాదాల అనుగ్రహం నాకుంది. నామాట నిలబెట్టుకుంటాను' అన్నాడు. అతడు విప్లవ మార్గాన్ని ఎంచుకునేందుకు అదే నాందీ అయింది.

తిలక్‌తో కలయిక:

తరువాత కొద్ది కాలానికి సోమదేవస్వామి పరమపదించారు. రాంప్రసాద్ 9వ తరగతికి చేరుకున్నాడు

గురు సోమదేవ్‌జీ పాదాలనంటి
ప్రతిజ్ఞ చేస్తున్న రాంప్రసాద్ బిస్మిల్

షాజహాన్‌పూర్ సేవాసమితిలో ఆయన చురుకైన సభ్యుడిగా వున్నాడు. ఆ సంవత్సరం ఇండియన్ నేష నల్ కాంగ్రెస్ వార్షిక సమావేశం లక్నోలో జరుగవలసి వుంది. మితవాదులు, అతివాదులు అని రెండు వర్గా లుగా కాంగ్రెస్ చీలిపోయింది. మితవాదులు బ్రిటీష్ ప్రభుత్వంతో ఏవిధమైన ప్రత్యక్షచర్యను వద్దంటున్నారు. చర్చలద్వారా, విజ్ఞప్తులద్వారా స్వాతంత్ర్యం సాధించా లనేది వీరి ఉద్దేశ్యం. అతివాదులు ఏవిధంగానయినా బ్రిటీష్ ప్రభుత్వాన్ని సంఘర్షణతో లొంగదీసుకోవాలని, పూర్తి స్వాతంత్ర్యాన్ని పొందాలని అభిలషిస్తున్నారు. తిలక్ ఆసమావేశాల్లో పాల్గొనార్సి ఉంది, కనుక అతి వాదులు ఎక్కువ సంఖ్యలో పోగయ్యారు. రామ్ప్రసాద్ కూడా లక్నో వెళ్ళాడు. స్వాగతసమితిలో మితవాదులు ఎక్కువగా ఉండడం చేత తిలక్‌కు స్వాగతం చెప్పేం దుకు పెద్దగా ఏర్పాట్లు చేయలేదు. కాని యువకుడైన రాంప్రసాద్ తిలక్‌ను పెద్ద ఊరేగింపుగా నగరంలో తీసుకువెళ్ళాలని ఆకాంక్షించాడు. రైల్వే స్టేషన్‌లో తిలక్ రైలు పెట్టెదిగగానే స్వాగతసమితి సభ్యులు వెళ్ళి ఆయన్ను తీసుకువచ్చి కారులో కూర్చోబెట్టారు. రాంప్రసాద్ మరో సహచరుడితో కారుకు అడ్డంగా

వెళ్లాడు. 'కారుకదలాలంటే మామీదుగా వెళ్ళనివ్వండి' అని హూంకరించాడు. సర్దిచెప్పినా వినలేదు. అతని స్నేహితులు ఒక బండిని అద్దెకు తీసుకున్నారు. తిలక్‌ను ఆ బండిలో కూర్చోబెట్టి ఘనంగా ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. దారిపొడుగునా పుష్పాలు లోకమాన్యుడిపై వర్షించాయి.

విప్లవరంగం:

లక్నో కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా రామ్‌ప్రసాద్‌కు కొందరు విప్లవకారులతో పరిచయమయ్యింది. అతను విప్లవకారుల కమిటీ సభ్యుడయ్యాడు. కమిటీ వద్ద డబ్బు తక్కువగా ఉంది. ఆయుధాలు కొనేందుకు బాగా ధనం కావాలి. విప్లవ సాహిత్యాన్ని ప్రచురించి అమ్మితే తమ ఆశయాలకు ప్రచారం కల్గినట్లూ వుంటుంది, ధనమూ వస్తుందని రాంప్రసాద్ ఆలోచించి, తల్లిదగ్గర 400రూపాయలు అప్పుతీసుకొని 'అమెరికాకు స్వాతంత్ర్యం ఎలా వచ్చింది?' అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఆసమయంలో జిందాలాల్ దీక్షిత్ అనే విప్లవకారుడికి గ్వాలియర్‌లో జైలు శిక్ష విధించారు. ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తెచ్చేందుకు

రమాతను దర్శిస్తున్నందుకు ఆనందభాష్పాలు"

తను దర్శిస్తున్నందుకు ఆనందభాష్పాలు"

రామ్‌ప్రసాద్ 'దేశప్రజలకో సందేశం' అన్న శీర్షికతో ఒక కరపత్రాన్ని ప్రచురించాడు.తన సాహిత్య విక్రయం ద్వారా అప్పుతీర్చుకోవడమే కాకుండా 200రూపాయలు లాభాన్ని గడించాడు. కాని అప్పటి ప్రభుత్వం పై రెండు ప్రచురణలను నిషేధించింది. తనకు లభించిన ధనం ద్వారా వానికి కొన్ని ఆయుధాలు వచ్చాయి. గ్వాలియర్ నగరంలో తిరిగి రామ్‌ప్రసాద్ ఒక రివాల్వర్ సంపాదించాడు. క్రమంగాకొన్ని ఆయుధాలు అమ్మేదుకాణాలు పదేపదే సందర్శించడం వల్ల అతనికి ఆయుధ పరిజ్ఞానం అబ్బింది. ఆయుధాలు సేకరిస్తున్న నేరానికి ఒకసారి పోలీసులకు చిక్కిపోయేవాడే! అదృష్టవశాత్తు తప్పించుకున్నాడు. అనేక రైల్వే స్టేషన్లమీదుగా అతి జాగ్రత్తగా రామ్‌ప్రసాద్ ఆయుధాలను షాజహాన్‌పూర్‌కు చేరవేశాడు. ఆ విధంగా వారుకొన్ని ఆయుధాలను సమీకరించుకోగలిగారు.

నిషిద్ధపుస్తకాల అమ్మకం:

భారత జాతీయ కాంగ్రెస్ ఢిల్లీలో సమావేశం కావలసి ఉంది. 'అమెరికాకు స్వాతంత్ర్యం ఎలా వచ్చింది?' అన్న పుస్తకప్రతులు మిగిలినవి అమ్మేం

దుకు యిదేసమయమని రాంప్రసాద్ భావించాడు. షాజహాన్‌పూర్ సేవాసమితి తరఫున సమావేశాలకు ఒక వైద్యబృందం పంపబడింది. సమితి వలంటీర్లు స్వేచ్ఛగా ఆ పుస్తకం గురించి ప్రచారం చేశారు. పోలీసులకీ విషయం తెలిసింది. కాంగ్రెస్ శిబిరాన్ని చుట్టుముట్టారు. యిది పసిగట్టిన రాంప్రసాద్ పుస్త కాలు వుంచిన గుడారం వద్దకువెళ్ళి అన్నిటిని ఒక కోటులో కట్టివేసి, దానిపై వైద్యబృందం సంకేతం తగిలించి, వైద్యబృందం వాలంటీరు దుస్తులతో పోలీ సుల కళ్ళుగప్పి కాంగ్రెస్ శిబిరంలోకి దూరాడు. అలా పుస్తకాలు రక్షింపబడ్డాయి. తరువాత వాటిని విక్రయించాడు.

మృత్యునీడల్లో:

ఢిల్లీనుంచి షాజహాన్‌పూర్ చేరుకున్న తరువాత తనను తన అనుచరులను పోలీసులు వెంటాడుతు న్నట్లు తెలిసింది. విప్లవసంఘంలోని యిద్దరు సభ్యుల మధ్య సంఘర్షణ మూలంగా పోలీసువారికి వీరి బస తెలిసింది. వెంటనే రాంప్రసాద్ మరోముగ్గురు స్నేహితులతో కలసి షాజహాన్‌పూర్ వదిలిపెట్టాడు.

వారు ప్రయాగ చేరి ఒక సత్రంలో వున్నారు. భవిష్యత్ కార్యక్రమం గురించి వారిమధ్య తీవ్రవాదోపవాదాలు జరిగాయి. తమలోని ఒక పిరికివాడు పోలీసులకు దొరికిపోతే తమ రహస్యాల్ని పోలీసువారికి తెలిసిపోతాయని అందుకే అతన్ని చంపాలని వారు నిర్ణయించారు. రామ్‌ప్రసాద్‌కు అది యిష్టంలేదు. అందువలన రాంప్రసాద్‌పై వారు కోపంతో వున్నారు.

ఒకరోజు సాయంత్రం యమునానది ఒడ్డుకు నలుగురూ చేరారు. స్నానం చేసి రాంప్రసాద్ సాయంత్రం ధ్యానానికి కూర్చున్నాడు. స్నేహితులు అతనికి దగ్గరలోనే కూర్చున్నారు. ధ్యానంలో మునిగి వున్న రాంప్రసాద్ తన చెవిప్రక్కనుంచి ఒక గుండు దూసుకుపోయిన శబ్దానికి ఉలిక్కిపడ్డాడు. తన రివాల్వర్‌ను చేతికందుకునేంతలోనే మరోసారి గుండు శబ్దం వినిపించింది. తన సూట్‌కేసులో వున్న రివాల్వర్‌ను అందుకొని నిలబడేంతలో స్నేహితులు పారిపోయారు. రాంప్రసాద్ మనసు వికలమైపోయింది. తనపై హత్యాప్రయత్నం జరిగిందని గుర్తించాడు. తన మద్దతుదారులను కూడగట్టుకోవాలనుకున్నాడు.

ఆరోజు రాత్రి తన స్నేహితుడితో గడిపి మరు వాడు రాంప్రసాద్ లక్నోచేరాడు. జరిగిన సంఘటన గురించి తన మిగిలిన విప్లవమిత్రులకు తెలియజేశాడు. తల్లిని కలిశాడు. ఆకథ విన్న తల్లి గ్వాలియర్‌లోని బంధువుల వద్దకు వెళ్ళమని సలహాయిచ్చింది. ఈ సమయంలో రాంప్రసాద్ వ్యవసాయం చేశాడు. తన విప్లవభావాలను సాహిత్యరూపంగా మలిచాడు..

చాల బెంగాలీ పుస్తకాలను హిందీలోకి అనువదించాడు. స్వీయరచనలు కూడా చేశాడు. పశువులను గడ్డిమేపేందుకు తీసుకువెళ్ళినప్పుడు తన తోపాటు వ్రాసేందుకు సామాగ్రి తీసుకువెళ్ళేవాడు. పశువులను మేతకు వదిలి తాను ఒక నీడన చేరి రాయుటం మొదలుపెట్టేవాడు. 'బొల్షివిక్ విప్లవం', 'కాథరిన్', స్వదేశీ రంగు వంటి, రచనలు చేశాడు. రెండు పుస్తకాలను అనువదించాడు. యోగసాధన అన్న పేరుతో అరవిందుని పుస్తకాన్ని అనువదించాడు. గణేశ్ శంకర్ విద్యార్థి ద్వారా నడుపబడే సుశీల్ మాలా, ప్రభ, అన్న పత్రికల్లో యివి ప్రచురించబడేవి.

1919వ సంవత్సరంలో మొదటి ప్రపంచయుద్ధా

నంతరం ప్రభుత్వం విప్లవకారుల విషయంలో తన విధానాన్ని మార్చుకుంది. నేరాలు ఉపసంహరించబడ్డాయి. రాజకీయ ఖైదీలను విడుదల చేశారు. రాంప్రసాద్ షాజహాన్‌పూర్‌కు తిరిగి వచ్చాడు.

స్వతంత్ర్య జీవనం:

రాంప్రసాద్ కుటుంబ ఆర్థికపరిస్థితి దయనీయంగా ఉండేది. వయసొచ్చిన చెల్లెలు ఒకామె పెళ్ళికి వుంది కాని వారి జీవనం గడవటమే కష్టమైపోయింది. తన కుటుంబ వ్యవహారాలపై అతని దృష్టి మరలింది. ఒక ప్రచురణా సంస్థను పునరుద్ధరించాలని, అలా కొంత సంపాదించాలని అనుకున్నాడు. కాని అది అంతబాగా పనిచేయలేదు. కొందరు మిత్రుల సహాయంతో ఒక పరిశ్రమలో మేనేజర్‌గా చేరాడు. క్రమంగా పరిస్థితి కొంతమెరుగైంది. విప్లవోద్యమాన్ని తిరిగి నిర్మాణం చేద్దామనుకున్నాడు కాని, ఆసమయంలో సహాయనిరాకరణోద్యమానికి ప్రజల మద్దతు లభిస్తోంది. క్రమంగా విప్లవకార్యకలాపాలు స్తంభించిపోయాయి.

ఒక పట్టు పరిశ్రమను కొంత పెట్టుబడితో స్థాపించాడు. అహోరాత్రులు శ్రమించాడు. ఒక ఏడాదిలో

పరిశ్రమ నిలబడింది. తన చెల్లెలును ఒక జమిందారు కిచ్చి పెళ్ళి చేశాడు. తల్లి సంతోషించింది. రామ్ప్రసాద్ కూడా త్వరగా పెళ్ళి చేసుకోవాలని ఆమె కోరిక.

మహాత్మాగాంధీ సహాయనిరాకరణోద్యమాన్ని 1921లో విరమించుకున్న తరువాత విప్లవోద్యమం మళ్ళీ బలంపుంజుకుంది. 'హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్' పేరున ఒక సంస్థ అఖిలభారత స్థాయిలో ప్రారంభించబడింది. ఉత్తరప్రదేశ్‌లో కూడా విప్లవకారులు మళ్ళీ కలవటం మొదలయింది. రామ్ప్రసాద్ కు కూడా పిలుపు వచ్చింది. 'ఆరు నెలలపాటు తన వ్యాపారాన్ని ఒకస్థాయికి తెచ్చి తన స్నేహితుడికి దానిని అప్పజెప్పి రాంప్రసాద్ మళ్ళీ విప్లవకార్యకలాపాలలో నిమగ్నుడయ్యాడు.

విప్లవోద్యమానికి ప్రజల సమర్థన కూడా ఉంది. కార్యకర్తల నిర్మాణం వుంది. కాని నిధులకొరత వుంది. తమజీవితాలను విప్లవోద్యమం కోసం అంకితం చేసిన వారిని పోషించేందుకు తగిన ధనం కూడా వారి వద్దలేదు. ఇక ఆయుధాల సమీకరణ అసాధ్యమే అయ్యేది. నిరాశచెందిన యువకిషోరాలు

రాంప్రసాద్‌వద్దకు వచ్చి 'తరువాత పని ఏమిటి పండిట్ జీ?' అని అడిగేవారు. వారి దయనీయ పరిస్థితిని చూసి రాంప్రసాద్ బాధపడేవాడు. ధనంలేకుండా తానేం చేయగలడు? కనుక ధనసేకరణకై తన దృష్టి సారించాడు. మొదట్లో ఒకటి రెండు గ్రామాలను దోచుకున్నారు. కానీ రెండు వందల రూపాయల కన్నా ఎక్కువ దొరకలేదు. అది ఎందుకు కొరగాదు. అయినా వారు దోచుకున్నదెవర్ని? రాంప్రసాద్ ఆలోచించాడు. వారుసాటి భారతీయసోదరులే. ఇలా ఆలోచిస్తూ ఒకరోజు షాజహాన్‌పూర్ నుండి లక్నో వెళ్తున్న రైలులో ప్రయాణం చేస్తున్న రాంప్రసాద్ ప్రతిస్టేషన్‌లో రైలు ఆగటం, స్టేషన్ మాస్టరు ధనపు సంచులను తెచ్చి గార్డుక్యారేజిలో పడేయటం గమనించాడు. ఆధనపు సంచులకు ప్రత్యేక భద్రతకూడా ఏమీలేదు. విప్లవకార్యకలాపాలకోసం పెద్దమొత్తంలో ధనం సేకరించాలన్న తన ఆలోచనకు ఆనాడే రూపం ఏర్పడింది.

కాకోరీ రైలు దోపిడి:

లక్నోకు దగ్గరలోని చిన్న గ్రామం 'కాకోరి'

అది ఆగస్టు 9, 1925వ సంవత్సరం. కాకోరి గ్రామం చేరుకుంటున్న రైలును రాంప్రసాద్ తన తొమ్మిది మంది విప్లవ సహచరులతో గొలుసులాగి ఆపివేశాడు. గార్డు పెట్టెలో ప్రభుత్వం ద్వారా కూడ బెట్టబడిన ధనపు సంచులను వారు దోపిడీ చేశారు. ఒక ప్రయాణీకుడు అనుకోకుండా తుపాకీ గుండుకు బలికావడం మినహా రక్తపాతమేమీ జరుగలేదు.

ఎంతో చాకచక్యంగా జరిగిన ఈ దోపిడీ ప్రభుత్వాన్ని కుదిపివేసింది. ప్రాథమిక విచారణలు పూర్త యిన తరువాత ఒక నెల అనంతరం ప్రభుత్వం నిందితుల్ని పట్టుకునేందుకు వలవిసిరింది. అందరి మీద అరెస్టువారెంట్లు జారీ చెయ్యబడ్డాయి. ఒక్క చంద్రశేఖర్ ఆజాద్ మినహా అందరూ పట్టుబడ్డారు. ఆరు నెలలపాటు విచారణ జరిగింది. రాంప్రసాద్, అష్ఫాకుల్లా, రోషన్‌సింగ్, రాజేంద్రలాహిరిలకు ఉరిశిక్ష విధించబడింది. ఈయువకిశోరాల ప్రాణాలను రక్షించేందుకు భారతదేశమంతా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ప్రముఖవ్యక్తులెందరో బ్రిటీష్ ప్రభుత్వానికి ఈ మేరకు లేఖలు వ్రాశారుకాని ప్రభుత్వం లొంగలేదు

1927 డిసెంబరు, 18వ రాజేంద్రలాహిరిని ఉరితీశారు. 19వ తేదీన రాంప్రసాద్, అష్ఫాకుల్లాలను, 20వ రోషన్‌సింగ్‌ను ఉరితీశారు. అందరూ ప్రసన్నవదనాలతో మృత్యువును కౌగిలించుకొని స్వాంతంత్ర్యోద్యమ చరిత్రకు ఒక సువర్ణ అధ్యాయం అందించారు:

ఆత్మకథ:

తన ఉరిశిక్షకు ముందు రామ్‌ప్రసాద్ ఆత్మకథ వ్రాసుకున్నాడు. హిందీసాహిత్యంలో అది ఒక అత్యుత్తమరచన.

ఆ రచన ఎవరికంటపడకుండా మూడుదఫాలుగా జైలు బయటకు వచ్చింది.

1929లో అచ్చయింది. వెంటనే ప్రభుత్వం నిషేధించింది.

మళ్ళీ స్వతంత్ర భారతంలోనే ఆ పుస్తకం వెలుగుచూసింది.

అందులో తన తల్లిని సంభోదిస్తూ రాంప్రసాద్ "నాకు జన్మనిచ్చిన ప్రియమైన తల్లీ! నన్నాశీర్వదించు. చివరిక్షణం వరకు నాహృదయం చలించకుండా నన్ను

శీర్వదించు. నీ పవిత్ర పాదాలవద్ద నా జీవనకుసుమాన్ని ఉంచేలా ఆశీర్వదించు" అంటాడు.

పండిట్ జిందాలాల్ దీక్షిత్, మొయిన్‌పురి కుట్రలో ప్రధాన నిందితుడు. అరెస్టయి ఢిల్లీలో క్షయ వ్యాధితో బాధపడుతూ దయనీయ పరిస్థితులలో మరణిస్తాడు. ఆయన గురించి వ్రాస్తూ 'రాంప్రసాద్ తుపాకి గుండుకు బలియై మాతృభూమికోసం తనువు చాలించాలని ఆకాంక్షించిన దీక్షిత్ కలలో నైనా తానంతటి నిస్సహాయస్థితిలో కన్నుమూస్తాడని భావించలేదు. భారతభూమిలో ఒక మహామనిషి వెళ్ళిపోయాడు. కాని దేశంలో ఎవరికీ ఈ విషయం తెలియదు' అని వ్రాశాడు. భారత్‌లో విప్లవోద్యమ భవిష్యత్తు గురించి వ్రాస్తూ 'చారిత్రాత్మకంగా విప్లవోద్యమం చాలా విలువైంది. ఇది ఎవరైనా ఒప్పుకోవలసిందే. అయితే మరో ఏభై ఏళ్ళవరకు ఈ ఉద్యమానికి భారత్‌లో విజయం లభించదు. పరిస్థితులనుకూలంగాలేవు. ఆయుధాలు చేపట్టి భారతి సేవకులం కావాలనుకునే కాంక్ష యువత విడిచిపెట్టాలి. ఇది యువతకు నా చివరి సందేశం' అని పేర్కొన్నాడు.

చెవిప్రక్కనుండి బుల్లెట్ దూసుకుపోయినా
చెక్కు చెదరని ధైర్యం

కవి బిస్మిల్: రాంప్రసాద్ కలంపేరు బిస్మిల్. హిందీలో బిస్మిల్ కు గొప్ప విప్లవ రచయితగా పేరుంది. తన ఆత్మకధలో చివరలో కొన్ని పదాలను ఆయన ఊటంకించారు. పద్యంలోని ప్రతిపాదం దేశభక్తి భావంతోకూడుకున్నదే.

ఒక పద్యంలో దేశంకోసం వెయ్యిసార్లు మరణించాల్సి వచ్చినా ఫరవాలేదు. ఓ పరమేశ్వరా! భారతదేశంలో నాకు వంద జన్మలనియ్యి. అలాగే నా ప్రతిజన్మలో నా జీవితం మాతృభూమి సేవలో రాలిపోయేలా వరమియ్యి' అని కోరుతాడు.

ఉరికంబం చేరుకునేముందు "ఓ పరమేశ్వరా! నా చివరి శ్వాసవరకు, చివరి రక్తపు బిందువువరకు నేను నీగురించి ఆలోచించేలా, నీ పనిలో నిమగ్నమయ్యేలా వరమియ్యి' అంటాడు.

వజ్రకఠోరత్వం:

రాంప్రసాద్‌ది యోధుడిలా జీవించి యోధుడిల మరణించిన ఉజ్వల జీవితం, ఉన్నత భారతీయ సంస్కారాలు మూర్తీభవించిన వ్యక్తి అతడు. ఎవరితోను

అతడు కటువుగా ప్రవర్తించలేదు. అలాంటి పరిస్థితి ఎక్కడైనా కనపడితే దాన్ని నిరసించాడు. కటువుగా లేనందువల్లే మృత్యువు నాహ్వానించవలసి వచ్చింది. తన ఆత్మకథలో 'కాకోరీ ఉదంతం' దృష్ట్యా తాను అరెస్టుకాబడిన విధానాన్ని గురించి వ్రాశాడు. "రాత్రంతా పోలీసులు నిద్రపోలేదు. అందరూ బయటకు వెళ్ళారు. కాపలావున్న ఒకే ఒక్క పోలీసు నిద్రలోకి జారుకున్నాడు. ఒక గుమాస్తా హడావుడిగా రాసుకుంటున్నాడు. అతను రోషన్‌సింగ్ సోదరుడు, ఒకసారి పలకరించి వుంటే జైలు తలుపులు తెరుచుకునేవే! బయటపడగలిగే వాడినే. ఆ గుమస్తా చిక్కుల్లో పడేవాడు. అతన్ని పిలిచాను. ఆ చిక్కులు అతను ఎదుర్కొనగలిగితే బయటకు వెళ్ళిపోతానని చెప్పాను. అతడు నన్ను బాగా ఎరిగినవాడు. నాపాదాలపైబడి, అలాజరిగితే తాను అరెస్టు అవుతాడని, తన భార్యపిల్లలు అలమటించి పోతారని ప్రాధేయపడ్డాడు. నేను జాలిపడ్డాను. ఒకసారి బయటకు వెళ్ళాలని కాపలావున్న కానిస్టేబుల్‌ను అడిగాను. మిగిలిన కానిస్టేబుళ్ళు అతనికి సంకెళ్ళు వేసి తీసుకెళ్ళు అన్నారు. అతనిపై విశ్వాసం ఉంది. అలా పారిపోడు అంటూ

కాపలావున్న పోలీసు నన్ను బయటకు తీసుకువెళ్ళాడు. మేము ఒక ఏకాంతప్రదేశానికి వెళ్ళాం. చేతులు ఒక గోడమీదుంచి వెనుకకు చూశాను. ఆ పోలీసు కుస్తీపో టీని చూడడంలో నిమగ్నమయ్యాడు. ఒక్క ఊపులో గోడదూకగలను. కాని ఆపోలీసు నా మీదుంచిన విశ్వాసాన్ని ఎలా దెబ్బతీయగలను? ఆతరువాత అతని భార్యాపిల్లలు తనగురించి ఏమనుకుంటారు? - యిలా సాగాయి నా ఆలోచనలు. దీర్ఘశ్వాసతీసుకొని ఆ పోలీసులతో కలసి మళ్ళీ జైలు గోడలమధ్యకు చేరాను"

జైలుకాపలాదారులకు రాంప్రసాద పట్ల అపారగౌరవముండేది. ఆతని ఋజువర్తనే అందుక్కారణం.

కాకోరీ రైలు దోపిడీ ఉదంతం భారతవిప్లవోద్యమ చరిత్రలో కలికితురాయి వంటిది. ఆఖ్యాతి రాంప్రసాద్‌కే దక్కుతుంది.

'మాతృభూమికోసం ఎన్నిసార్లు మరణించేందుకైనా నేను సిద్ధం

కాని భగవాన్ భారత్‌లో నాకు వందజన్మలన ప్రసాదించు.

ప్రతిజన్మా మాతృసేవలో తరించవలసిందే'

రాంప్రసాద్ చేసిన ఈ ప్రార్థన ప్రతిభారతీయుడి హృదిలో ప్రతిధ్వనించడమే ఆయనకు నిజమైన శ్రద్ధాంజలి.

* * *

* *

*